త్రుటిలో తప్పిన ప్రమాదం



పక్కకు ఒరిగిన బస్సు

చింతపల్లిరూరల్: చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు చిన్నగడ్డ –పెద్దగడ్డ గ్రామాల మధ్యలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని చోటు ఇచ్చే ప్రయత్నంలో, అదుపుతప్పి పక్కకు ఒరిగింది. ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరిపిల్చుకున్నారు. ఈ మార్గంలో ఎన్‌హెచ్–516 ఈ రోడ్డు పనులు జరుగుతున్నాయని, వర్షం పడడంతో బురదమయంగా మారి ఎదురుగా వేరేవాహనానికి చోటు ఇచ్చే క్రమంలో బస్సు స్కిడ్ అయి రహదారి అంచున ఓ పక్కకు ఒరిగిందని ప్రయాణికులు చెప్పారు.

ప్రయాణికుడి మృతి



మృతిచెందిన బాలాచంద్

చింతూరు: కూలిపని నిమిత్తం తమిళనాడుకు వెళ్లిన ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బాలాచంద్ కశ్యప్(55) అనే వ్యక్తి బస్సులో చింతూరు మండలం చట్టి వస్తూ మార్గమధ్యలో మృతిచెందాడు. తమిళనాడులో బాలాచంద్ అనారోగ్యానికి గురవడంతో యజమానులు అతనిని ఇతర కూలీలతో కలిపి ఛత్తీస్‌గఢ్‌కు బస్సులో పంపించారు. బస్సు చట్టి వస్తున్న క్రమంలో అతడికి ఫిట్స్ రావడంతో మార్గమధ్యలో మృతి చెందాడు. బస్సు సిబ్బంది అతని మృతదేహాన్ని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని, ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానన్నట్టు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు.

దోమల నివారణకు చర్యలు

రాజవొమ్మంగి: పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుస్మా, డాక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో దాకరాయి గ్రామంలో దోమల నివారణ మందు పిచికారీ పనులు జరిగాయి. వారు మాట్లాడుతూ దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దోమతెరలు వినియోగించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

సీఎం జగన్‌తోనే పేదల అభ్యున్నతి



ఎటపాకలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



చట్టిలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ మురళి, ఎంపీపీ అమల, నాయకులు



ఏజీ కొడేరులో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ సుబ్బలక్ష్మి, నేతలు



కూటూరులో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



సోడేపాడ్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ రామారావు, నాయకులు



దారెలలో ప్రచారంలో చేస్తున్న ఎంపీటీసీ మల్లికార్జున్, నేతలు



ఎర్రంరెడ్డి నగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు



మారేడుబాకలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ ఆదిరాజు, నాయకులు



కొయ్యూరులో ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమేష్, నేతలు



నూరుపూడిలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



గంగవరంలో ప్రచారం చేస్తున్న నాయకులు

అరకులోయరూరల్/హుకుంపేట/ముంచంగిపుట్టు: అల్లూరి జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. గడప గడపకు వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, అమలుచేసి సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో వివరాలను గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల అభ్యున్నతి సాధ్యమైందన్నారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. అరకులోయ మండలంలోని ఎన్నికల ప్రచారంలో ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు, , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు , మండల్ పార్టీ అధ్యక్షుడు గాసి, ఎంపీటీసీ ఆనంద్ కుమార్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, నాయకుడు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.హుకుంపేట మండలంలోని ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు ఆధ్వర్యంలో డమ్మీ ఈవీఎంలుతో అవగాహన కల్పించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు. ముంచంగిపుట్టు మండలంలోని ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, ఎంపీపీ సీతమ్మ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్, వైస్ ఎంపీపీ భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

పాడేరు/ కొయ్యూరు: పాడేరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే మన్యప్రాంతాభివృద్ధి జరిగిందని, గిరిజనుల ఆర్థికస్థితిగతులు మారాయన్నారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని గ్రామస్తులను కోరారు.పాడేరు మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొయ్యూరు మండలంలోని ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ రమేష్, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి మునిలినాయుడు, సచివాలయ కన్వీనర్ సుధాకర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి సత్యనారాయణ, ఎంపీటీసీ మల్లేశ్వరి, మహిళా విభాగ నాయకురాలు సావిత్రి, పాటి శేఖర్ పాల్గొన్నారు.

రంపచోడవరం/ఎటపాక/చింతూరు /కూనవరం/ గంగవరం/వీఆర్‌పురం/మారేడుమిల్లి/ రాజవొమ్మంగి: రంపచోడవరం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా జరిగింది. పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పథకాలు, పార్టీ మేనిఫెస్టోను వివరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వల్లే నియోజకవర్గం అన్ని రంగాల్లో పరుగులు తీస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిని, అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణిని గెలిపించాలని అభ్యర్థించారు. రంపచోడవరం మండలంలో ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు కాపారపు రూతూ, అన్నవరం డైరెక్టర్ కారుకోడి పూజ, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి , కన్నబాబు తదితరులు పాల్గొన్నారు. ఎటపాక మండలంలోని ఎన్నికల ప్రచారంలో ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, సర్పంచ్‌లు ఆదినారాయణ, సీతాలక్ష్మి, ఉప సర్పంచ్‌లు శశికుమార్, శ్రీనివాసరెడ్డిజిల్లా కార్యదర్శులు రేవతి, రాంబాబు, వెంకట్, శివబాబు, జయచంద్రరెడ్డి, మణి, నర్సింహరావు, రాము తదితరులున్నారు. చింతూరు మండలంలోని ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ అక్బర్‌అలీ, కన్వీనర్లు రామలింగారెడ్డి, రాజు, సాయిబాబు, సర్పంచ్ సుబ్బలక్ష్మి, మైనార్టీ సెల్ కన్వీనర్ జక్రియా, సర్పంచ్ కన్నారావు తదితరులు పాల్గొన్నారు. కూనవరంలోని మండలంలోని ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు దీకొండ గంగాధర్‌రావు, అరవా వెంకట్రామారావు, సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, నేతలు బాబు, విజయరెడ్డి, భరతమూర్తి తదితరులు పాల్గొన్నారు.గంగవరం మండలంలోని ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ ఎంపీపీలు గంగాదేవి, రామతులసి, ఎంపీటీసీ సభ్యులు వెంకటలక్ష్మి, కనకలక్ష్మి, పద్మావతి, కో–ఆప్షన్ సభ్యుడు ప్రభాకర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు బాబి, ఏడుకొండలు, సొసైటీ డైరెక్టర్లు సిద్ధార్థ, ప్రసాద్, కన్వీనర్ అప్పలరాజు, ఇన్‌ఛార్జ్ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు. వీఆర్ పురం మండలంలోని ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ రామారావు, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానీటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, కన్వీనర్ సత్తిబాబు, నాయకులు గోపాల్, సత్యనారాయణ, గంగులు, మురళి తదితరులు పాల్గొన్నారు. మారేడుమిల్లి మండలంలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, కన్వీనర్లు సత్యనారాయణ రెడ్డి, అనిల్ ప్రసాద్, వైస్ ఎంపీపీ రవికుమార్, కో–ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు, కార్యదర్శి గంగరాజు, వైస్ ప్రెసిడెంట్ వీరబాబు, ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్ తదితరులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి మండలంలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

కూనవరం: స్థానిక కోతులగుట్టలోని ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఎస్.వాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు గడువు ఈనెల 15 ముగుస్తుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు పాఠశాల యాజమాన్యంను సంప్రదించవచ్చన్నారు. ఇంటర్‌లో ఎంపీసీ-40, బైపీసీ-40, సీఈసీ–40 సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. విద్యార్థి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, 10వ తరగతి రిజల్ట్ సర్టిఫికెట్, తల్లిదండ్రుల మొబైల్ నెంబరు తప్పనిసరిగా దరఖాస్తుతో జతపర్చాలన్నారు. ఎస్టీ–36 సీట్లు(3 శాతం దివ్యాంగులతో కలిపి), ఎస్సీ–01, బీసీ–01, ఓసీ–01, ఏఈఖ్యూ–01, చొప్పున అవకాశం ఉందని, మొత్తం 40 సీట్లు ఉన్నట్టు చెప్పారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తదితరులు

చింతపల్లిరూరల్: ముత్యాలమ్మ తల్లి జాతర సందర్భంగా మంగళవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్నారు. తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా గిరిజన ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఆమెతో పాటు ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు అల్లూరి





రాజవొమ్మంగి, అడ్డతీగలలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న స్థానికులు

రాజవొమ్మంగి: స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో 101 సంవత్సరాల క్రిందట అల్లూరి దాడి జరిపిన చారిత్రాత్మక చిహ్నం, స్థానిక పురాతన పోలీస్ స్టేషన్ ఆవరణలో గల అల్లూరి విగ్రహానికి స్థానిక సీఐ సన్యాసినాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్ఐ వెంకయ్య సిబ్బంది పాల్గొన్నారు. పలువురు మాట్లడుతూ పోరాట యోధుడిగా అల్లూరి చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచారన్నారు. స్థానిక అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఆవరణలో గల అల్లూరి భారీ విగ్రహానికి ఎం.సూర్యనారాయణరాజు, పూర్వ విద్యార్థులు పూల మాలలు వేసి ఘననివాళులర్పించారు.

అడ్డతీగల: అల్లూరి శత వర్ధంతి సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో అల్లూరి దాడిచేసిన అడ్డతీగలలోని నాటి వాస్తవ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు యువజన సంఘం రంపచోడవరం డివిజన్ అధ్యక్షులు చోడిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరులో పిన్న వయస్సులోనే బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు చరిత్రలో చిరస్మరణీయుడుగా నిలిచారన్నారు. శ్రీను, సత్తిబాబు, రాజశేఖర్, శ్రీనివాస్, ఈశ్వరరావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.